www.aksharadarbar.com
బుధవారం 20, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :44 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

వైద్య శాఖలో..
5348 పోస్టుల భర్తీకి
అనుమతి..

అక్షర దర్బార్, హైదరాబాద్: వైద్య, ఆరోగ్య శాఖలో 5348 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఈ నెల 16న ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్, ఆయుష్, డ్రగ్ కంట్రోల్, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో ఉద్యోగాల భర్తీకి కూడా ప్రభుత్వం గ్రీన్సిగ్నల్ఇచ్చింది. వైద్యారోగ్య సర్వీసు నియామక బోర్డు ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.

3

యథేచ్ఛగా..
మట్టి తవ్వకాలు..

- మట్టి, మొరం కోసం చెరువుల్లో గుంతలు.
- నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు.
- ప్రకృతి వనరులను కొల్లగొడుతున్న ఘనులు
- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం, మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు రాత్రి వేళల్లో మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ అడ్డూ అదుపూ లేకుండా చెరువుల్లో జేసీబీలతో తవ్వి మొరం,మట్టిని అధిక రేట్లకు అమ్ముకుంటూ అక్రమంగా అడ్డదారిలో లక్షలు దండుకుంటున్నారు. — అక్షర దర్బార్, రేగొండ

కండువా మారుతున్న
రాజకీయం..!

ప్రస్తుతం రాజకీయ నాయకులను చూస్తుంటే ఊసరవెల్లి నయం అనిపిస్తుంది. ఊసరవెల్లి రంగులు మార్చినప్పటికీ దాని వల్ల ఎవరికీ నష్టం ఉండదు.. కానీ రాజకీయ నాయకులు కండువా మార్చడం వల్ల కొంత కాలంగా పార్టీలో పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు భారీగానే నష్టం జరుగుతోంది. ఎన్నికల వేళ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ పార్టీ మారి టికెట్ తెచ్చుకునే ఆశావహులకు తీరని అన్యాయం జరుగుతోంది. ఇటీవల కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జెండాలు మోసిన కార్యకర్తలకు విలువ లేదు కానీ కండువా మార్చిన నాయకులకు మాత్రం పెద్దపీట వేస్తుండడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. అంతకు ముందు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ బాట పట్టారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ మనుగడ కష్టమని భావించిన నేతలు కాంగ్రెస్, బీజేపీలో చేరి ఎంపీ టికెట్ తెచ్చుకునేందుకు తమ ప్రయత్నాలు చేస్తున్నారు.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

- రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల జోరు
- కొత్తగా వచ్చిన వారికి ఎంపీ టికెట్లు
- ఆశావహులకు మొండిచేయి
- కాంగ్రెస్, బీజేపీ తీరుపై సొంతపార్టీ నేతల్లో అసంతృప్తి
- పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపులేదని ఆవేదన

2లో

ఇంఛార్జి గవర్నర్ గా రాధాకృష్ణన్

2

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

ఆర్డీవోపై మంత్రి పొన్నం
ఫిర్యాదు..

తన కాల్ రికార్డ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపాడని ఆరోపణ

వివరాలు 2వ పేజీలో..

మాజీ సర్పంచ్
భూ బాగోతం..!

- దేవాదాయ భూమి తనదేనంటూ కబ్జా
- ప్రశ్నించిన గ్రామస్తులపై బెదిరింపులు
- స.హ చట్టంతో బయటపడిన కబ్జా పర్వం
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

వివరాలు 3వ పేజీలో..

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కండువా మారుతున్న రాజకీయం..!

- రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల జోరు
- కొత్తగా వచ్చిన వారికి ఎంపీ టికెట్లు
- ఆశావహులకు మొండిచేయి
- కాంగ్రెస్, బీజేపీ తీరుపై సొంతపార్టీ నేతల్లో అసంతృప్తి
- పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపులేదని ఆవేదన

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

ప్రస్తుతం రాజకీయ నాయకులను చూస్తుంటే ఊసర వెల్లి నయం అనిపిస్తుంది. ఊసరవెల్లి రంగులు మార్చినప్పటికీ దాని వల్ల ఎవరికీ నష్టం ఉండదు.. కానీ రాజకీయ నాయకులు కండువా మార్చడం వల్ల కొంత కాలంగా పార్టీలో పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు భారీగానే నష్టం జరుగుతోంది. ఎన్నికల వేళ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ పార్టీ మారి టికెట్ తెచ్చుకునే ఆశావహులకు తీరని అన్యాయం జరుగుతోంది. ఇటీవల కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జెండాలు మోసిన కార్యకర్తలకు విలువ లేదు కానీ కండువా మార్చిన నాయకులకు మాత్రం పెద్దపీట వేస్తుండడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. అంతకు ముందు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ బాట పట్టారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ మనుగడ కష్టమని భావించిన నేతలు కాంగ్రెస్, బీజేపీలో చేరి ఎంపీ టికెట్ తెచ్చుకునేందుకు తమ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆశావాహులకు అన్యాయం

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల వేళ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. పార్టీ మార్పులతో రాజకీయ వేడి రాజుకుంది. నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు బీజేపీలో చేరి తన కుమారుడికి నాగర్ కర్నూల్ నుంచి బీజేపీ టికెట్ తెప్పించుకున్నారు. జహీరాబాద్ సిట్టింగు ఎంపీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీబీపాటిల్ బీజేపీలో చేరి ఆపార్టీ నుంచి ఎంపీ టికెట్ కైవసం చేసుకున్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉంది. మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించినప్పటికీ ఆయన తన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఎంపి టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన భార్య మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది.

ఉమ్మడి జిల్లాలోనూ ఇదే పరిస్థితి..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు ట్విస్టుల మీద ట్విస్టులు ఇస్తున్నారు. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తారని అంతా భావించారు.. కానీ అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఆయన బీజేపీలోకి వెళ్లడం.. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం దక్కింది. సిట్టంగ్ ఎంపీగా ఉన్న పసునూరి దయాకర్ ఈ పరిణామాలను గ్రహించి బీఆర్ఎస్ పార్టీ తనకు టికెట్ కేటాయించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు సరైన స్థానం ఇవ్వని బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడం ఎందుకని భావించి వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పసునూరి దయాకర్ కే టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతోంది. అయితే అంతకుముందు కాంగ్రెస్ నుంచి దొమ్మటి సాంబయ్యకు టికెట్ వస్తుందని అందరూ భావించారు. అనూహ్యంగా పసునూరి దయాకర్ పేరు తెరపైకి రావడంతో ఆశావాహులంతా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపుదారులకు పార్టీ టికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. మానుకోట స్థానంలోనూ ఇదే తరహా రాజకీయాలు జరిగాయి. కాకపోతే మూడు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో అక్కడ ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. ఇంతకాలం బీఆర్ఎస్ లో కొనసాగిన సీతారాం నాయక్ బీజేపీలో చేరి టికెట్ దక్కించుకున్నారు. అక్కడ కూడా పార్టీ మారిన నేతకు టికెట్ కేటాయించడంపై సొంత పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇంఛార్జి గవర్నర్ గా రాధాకృష్ణన్ బాధ్యతలు

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

అక్షర దర్బార్, హైదరాబాద్: తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామాతో ఖాళీ అయిన తెలంగాణ గవర్నర్ పోస్టులో ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఇన్చార్జ్ గవర్నర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రాజ్భవన్లోని దర్బార్ హాల్లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదె ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు హాజరయ్యారు. తమిళిసై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గానూ పనిచేసిన నేపథ్యంలో రాధాకృష్ణన్కు కూడా ఆ బాధ్యతలు అప్పగించారు. కాగా, రాధాకృష్ణన్ గతేడాది ఫిబ్రవరిలో ఝార్ఖండ్ గవర్నర్గా నియమితులయ్యారు. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్ గతంలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు నియమితులైన గవర్నర్లు అందరూ తమిళనాడు వారే కావడం విశేషం.

పోలీసుల తనిఖీలు..

అక్షర దర్బార్, వరంగల్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో నాయుడు పంప్ చెక్ పోస్ట్ వద్ద ఏసీపీ నందిరాం నాయక్, మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున డబ్బులు, నగలుకు సంబందించి సరైన పత్రాలతో తరలించాలని సూచించారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెపా రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవి ముదిరాజ్

అక్షర దర్బార్, దుగ్గొండి : మెపా రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవి ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మెపా(ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు చిరంజీవిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్, గౌరవ అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జాతి అభివృద్ధి, ఐక్యత కోసం తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆర్డీవోపై మంత్రి పొన్నం ఫిర్యాదు

తన కాల్ రికార్డ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపాడని ఆరోపణ

అక్షర దర్బార్, హైదరాబాద్ : హన్మకొండ ఆర్డీవో తన ఫోన్ కాల్రికార్డు చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకి పంపించారని, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. వెంటనే ఆర్డీవోపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్తో కరవు వచ్చిందని ప్రతిపక్షనేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అకాల వర్షాల వల్ల పంటనష్టంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

బండిపై విమర్శలు..

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్అవినీతిపరుడని, బీజేపీలో యాత్రల పేరిట కార్పొరేట్ఆఫీసుల నుంచి డబ్బులు వసూలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆయనపై వస్తున్న ఆరోపణలపై బండి సంజయ్సమాధానం చెప్పాలన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నుంచి మూడు సార్లు ఓడిపోయారని, ఎంపీగా ఉండి కూడా ఓడిపోయి మళ్లీ పోటీ చేసే అర్హత బండి సంజయ్కు లేదని పొన్నం ఎద్దేవా చేశారు. తన కన్నతల్లిని అవమానించిన దుర్మార్గుడు బండి సంజయ్అని తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని కేసీఆర్అపాయింట్ చేయించాడని ప్రచారం జరుగుతోందన్నారు. దీనికీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గంగుల కమలాకర్, బండి సంజయ్ ఇద్దరూ లోపాయికారి మిత్రులని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

బయటపడిన మాజీ సర్పంచ్
భూ బాగోతం..!

- దేవాదాయ భూమి తనదేనంటూ కబ్జా
- ప్రశ్నించిన గ్రామస్తులపై బెదిరింపులు
- మాజీ ఎమ్మెల్యే అనుచరుడిగా చలామని
- స.హ చట్టంతో బయటపడిన కబ్జా పర్వం
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్
- ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామన్న ప్రజలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: సహ చట్టం ద్వారా మాజీ సర్పంచ్ భూ కబ్జా బాగోతం బట్టబయలైంది. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని ఖిలా వరంగల్ మండలం స్తంభంపల్లిలో దేవాదాయ శాఖకు చెందిన స్థలం మింగేయడంతో పాటు గ్రామస్తులను భయ భ్రాంతులకు గురి చేసినట్లు స్థానికులు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరుడిగా పేరు చెప్పుకుంటూ ఆ స్థలంలోకి ఎవరినీ అడుగుపెట్టనీయలేదని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలు సహ చట్టం ద్వారా విషయాన్ని తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వేయర్ సర్వే చేసి అట్టి స్థలం దేవదాయ శాఖదేనని తేల్చారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని సర్వేయర్ చెప్పారు. కబ్జాకు గురైన స్థలంలో ఉండాల్సిన ఐదు అడుగుల ఆంజనేయ విగ్రహాన్ని మాజీ సర్పంచ్ తొలగించాడని గ్రామస్తుల ఆరోపించారు. కాగా, మాజీ సర్పంచ్ పై చర్యలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని, దేవాదాయ శాఖకు చెందిన స్థలాన్ని కాపాడుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు.

యథేచ్ఛగా..
మట్టి దందా..!

జేసీబీ సాయంతో మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు

- మట్టి, మొరం కోసం చెరువుల్లో గుంతలు.
- నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు.
- ప్రకృతి వనరులను కొల్లగొడుతున్న ఘనులు
- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

అక్షర దర్బార్, రేగొండ: రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం, మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు రాత్రి వేళల్లో మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ అడ్డూ అదుపూ లేకుండా చెరువుల్లో జేసీబీలతో తవ్వి మొరం,మట్టిని అధిక రేట్లకు అమ్ముకుంటూ అక్రమంగా అడ్డదారిలో లక్షలు దండుకుంటున్నారు. అయినా వీరిని అడ్డుకునే నాథుడే లేకపోవడం గమనార్హం. మండలంలోని పలు గ్రామ చెరువుల్లో వారం రోజుల నుంచి పట్ట పగలే జేసీబీలతో మొరాన్ని తవ్వి అమ్ముకుంటున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. చెరువుల్లో జేసీబీలు చేసిన పెద్ద పెద్ద గుంతలలో పశువులు పడి మరణించిన దాఖలాలు ఉన్నాయని పశువుల కాపర్లు ఆరోపిస్తున్నారు. చెరువుల్లో మొరం, మట్టి తీయాలంటే సాధారణంగా ఇరిగేషన్, తహసీల్దారు పర్మిషన్ తప్పనిసరి. కానీ, ఎలాంటి పర్మిషన్ లేకుండానే కొందరు అక్రమార్కులు చెరువుల్లో మట్టి తవ్వకాలు జరపడం అనుమానాలకు తావిస్తోంది. ప్రకృతి వనరులను దోచుకుంటూ, చెరువులను ధ్వంసం చేస్తున్న వారిపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- చిటకోడూరు రిజర్వాయర్ పరిశీలన

అక్షర దర్బార్, జనగామ : జనగామ జిల్లాలోని చిటకోడూరు రిజర్వాయర్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్యాం ఆయకట్టు, తాగునీరు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ కు సంబంధించిన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ కు చెందిన భూ సేకరణకు సంబంధించి 75 ఎకరాలు పరిశీలనలో ఉందన్నారు. త్వరలోనే క్షేత్రస్థాయిలో ఎస్ఆర్ఎస్పీ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గండిరామారం రిజర్వాయర్ కు సంబందించిన పంపింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఈ సుధీర్, ఈఈలు మంగిలాల్, రవి, ఏఈ రాజేష్, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

మీడియా సెంటర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్: జిల్లా కలెక్టరేట్లోని డీపీఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ , మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని ఆమె సూచించారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదం, మంజూరు చేయాలని కలెక్టర్ అన్నారు. వార్తా పత్రికలు, ఇ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్లు, సోషల్ మీడియా, మూవీ హౌస్లు, ఎస్ఎంఎస్లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే ప్రసారం, విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రావీణ్య తెలిపారు. డీపీఆర్వో ఆయుబ్ అలీ, ఆదనవు పీఆర్వో ప్రేమలత, ఎలక్షన్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, ఎంసీఎంసీ సభ్యులు శ్రీధర్, మెండు రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో
బీజేపీని గెలిపించాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

మాట్లాడుతున్న విజయచందర్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. బుధవారం దామెర మండలం కేంద్రంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీ హవా ఉందని, తిరిగి కేంద్రంలో తప్పకుండా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గన్ను సతీష్, వేల్పుల రాజకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ పొగడాల మధుకర్, సిలువేరు చంద్ర కిరణ్, దంసాని శ్రీనివాసరెడ్డి, సమ్మిరెడ్డి, ఎక్కాలదేవి రమేష్, రాజశేఖర్, రాజు, గండు పరశురాం, పెంట రమేష్, ఇదినూరి రాకేష్, బూత్ అధ్యక్షుడు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

23న లైట్లు ఆర్పేయాలి

అక్షర దర్బార్, వరంగల్ : ఎర్త్ అవర్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 23న రాత్రి 8.30-9.30 వరకు గంట సమయం పాటు లైట్లు ఆఫ్ చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ కోరారు. బుధవారం సచివాలయంలో 'ఎర్త్ అవర్' పోస్టరును ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పులు, జీవ-వైవిధ్య నష్టం, పర్యావరణాన్ని రక్షించడానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు స్విచ్ ఆఫ్ పవర్ ద్వారా ఎర్త్ అవర్ పాటించాలన్నారు. మార్చి 23న రాత్రి సచివాలయం, దుర్గం చెరువు, బీఆర్ అంబేద్కర్ విగ్రహం, బుద్ధ విగ్రహం, గోల్కొండ కోట, చార్మినార్, స్టేట్ లైబ్రరీ, రాష్ట్రంలోని ఇతర స్మారక చిహ్నాలన్నింటిలో లైట్లు ఆర్పాలని ఆమె కోరారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అనుమానాస్పద లావాదేవీలపై నిఘా

డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో సీపీ, కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

అక్షర దర్బార్, హనుమకొండ: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిగి తెలుసుకున్నారు. దీని ప్రకారంగా సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేస్తామన్నారు. సాధారణంగా మద్యం దుకాణాలకు ఎంత మద్యం కేటాయించబడుతుంది. ఈ ఎన్నికల సమయంలో ఎంత తీసుకుంటున్నారనే వివరాలను డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనుమానాస్పద నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలని, ఏక మొత్తంగా జరిగిన ఫోన్ పే, గూగుల్ పే ఖాతాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డీఆర్వో వైవీ గణేష్, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీఆర్డీవో నాగపద్మజ, జిల్లా ఖజానా శాఖ డిడి రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, కిషోర్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఔషధ నియంత్రణ అధికారుల దాడులు

- **6 ఏజెన్సీలపై కేసులు..**
- **రూ.51 లక్షల విలువ చేసే ఇంజిక్షన్లు సీజ్**

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : మెడికల్ ఏజెన్సీల దందా వెలుగు చూసింది. బిల్లులు లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై ఔషధ నియంత్రణ అధికారులు కొరఢా ఝులిపించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎలాంటి బిల్లులు లేకుండా ఔషధాలు హైదరాబాదుకు తీసుకొచ్చి విక్రయిస్తున్న ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించారు. రూ. 51 లక్షల విలువైన ఇంజిక్షన్లు అక్రమంగా తరలించినట్లు తనిఖీల్లో అధికారులు గుర్తించారు. వాటిని సీజ్ చేసి ఆరు ఏజెన్సీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సికింద్రాబాద్, ఉప్పల్, కాప్రా, నాగోల్, సుల్తాన్ బజారులో అధికారులు సోదాలు నిర్వహించారు. ఇలాంటి అక్రమ రవాణా వరంగల్లో కూడా జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి ఔషధాల అక్రమ వ్యాపారం అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు నెలల్లో నీరందివ్వాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిన్న కాళేశ్వరం స్టేజ్–2 పంప్ హౌస్ మరమ్మతు పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వానాకాలం పంటకు సాగునీరు అందివ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కాటారం మండలం గారేపల్లి వద్ద రెండో దశ పంప్ హౌస్ బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మందిరం, ఎర్ర చెరువులకు సాగు నీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరితగతిన మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగులో ఉన్న భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల చెరువు, కొత్త చెరువు, మందిరం చెరువు, ఎర్ర చెరువులను, మహాదేవ పూర్ వద్ద ఆగిపోయిన పైపు లైను పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డీఈలు ఉపేందర్, సూర్య, పరశురాం, ఏఈలు విజయ కుమార్, వెంకన్న, తిరుపతి, ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

- **శ్రీ వేద పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం**
- **ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు**

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. దీనివల్ల విద్యార్థులకు బోధనపై అవగాహన కలుగుతుందని ప్రధానోపాధ్యాయుడు విజయ్ అన్నారు. కాగా, డీఈవోగా ఐలి సాయి అమృత్, ఎంఈవోగా కొండ అక్షయ్ కుమార్, హెచ్ఎంగా చందా హర్షిత్ కుమార్, పీఈటీగా కోకిల రిషితేజ్, ఉపాధ్యాయులుగా సిరి చందన, అక్షయ, ఆధ్య, త్రినయని, అవంతిక, అయాన్, మేఘన, వర్షిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తి రెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

- **నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**
- **బీజేపీలో పలువురి చేరిక..**

అక్షర దర్బార్, నర్సంపేట : బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని ఆపార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట మండలం లింగాపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు, మండల ఇన్చార్జీ పింగిలి మోహన్ రెడ్డి, నెక్కొండ మండల ఇన్చార్జీ గడ్డం ఆంజనేయులు, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు అచ్చ దయాకర్, నాయకులు వనపర్తి మల్లయ్య, ఎర్ర రాజు, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పుతున్న రాణాప్రతాప్ రెడ్డి